
రామాయణం

# సుందర కాండ కథ



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని ఆర్కైవ్ వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ఆర్కైవ్ వారి వెబ్ సైట్: https://archive.org
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో ఆర్కైవ్ వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## ఆర్కైవ్ వారి వెబ్ సైట్:

## https://archive.org/



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామశ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ
శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామశ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ

## ఓమ్

# సుందరాకాండ కథ

## ( వాల్మీకి రామాయణము అనుసరించి)



## కాసరబాద కామరాజు చారిటబుల్ ట్రస్ట్ ,
## హైదరాబాదు ఇండియా

శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామశ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ
శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామశ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ

కాసరబాద కామరాజు చారిటబుల్ ట్రస్ట్
కేర్ అఫ్ శ్రీ అడవి రామారావు
**203** ఆర్కేడియా ఎపార్ట్ మెంట్స్
**3-5-44/1** ఈడెన్ బాఘ్
హైదరాబాద్ **500 001**
ఇండియా

ఈ సుందరాకాండ కథ లోని చిత్రములు
తురగా శేషాచలం గారిచే
చిత్రీకరింపబడినవి
వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు
ఈ చిత్రముల సంపుటి మొదటి సంస్కృతము –ఇంగ్లిష్
సంక్షిప్త సుందరాకాండములో
ప్రచురింపబడడమైనది

జనవరి ౨౦౦౦
బెంగులూరు.

V2.0 Published by
Kasarabada Kamaraju Charitable Trust
All rights are with the trust

This was the first effort in bringing out Samkshipta Sundarakanda ( 1998). This was brought out with guidance from Smt Jagadamba Kasarabada and the blessings of Sri Bhashyam Appalaacharyulu garu , a noted Scholar.Briging this publication was supported by Smt Renuka Kasarabada, Dr & Mrs Chundi Satayanarayana and Mr & Mrs Ramaseshu Kasarabda.

The computer software used is Baraha- www.baraha.com
While all care has been taken certain letters do seem to get distorted while converting them to bold and vice versa. In any case as the adage goes

యదక్షర పదభ్రష్టం మాత్రాహీనంచ యద్భవేత్
తత్సర్వం క్షమ్యతాం దేవ శ్రీరామో నమోస్తుతే

ఓం
శాంతిః శాంతిః శాంతిః !!!

# సుందరాకాండ కథ


## ఉపోద్ఘాతము

## ధ్యానమ్

సీతాన్వేషణం.
( వాల్మీకి సుందరాకాండ 1 నుంచి 15 స్వర్గలు)

సీతా రావణ సంవాదము – త్రిజటా స్వప్నం
( వాల్మీకి సుందరాకాండ 16 నుంచి 27 స్వర్గలు )

హనుమనుమంతుడు సీతా దేవి సంభాషణ
( వాల్మీకి సుందరాకాండ 28 నుంచి 41 స్వర్గలు )

లంకాదహనం
( వాల్మీకి సుందరాకాండ 42 నుంచి 55 స్వర్గలు )

హనుమంతుని పునరాగమనం – రామునికి నివేదన .
( వాల్మీకి సుందరాకాండ 56 నుంచి 68 స్వర్గలు )

రామాయణ పారాయణ సమాపన శ్లోకములు

# ఓమ్

# సుందరాకాండ కథ

( వాల్మీకి రామాయణము అనుసరించి)

## ఉపోద్ఘాతము

అరణ్య కిష్కింధకాండలలో ముఖ్యఘట్టములు సీతా రాముల వనవాసము , మారీచుని సహాయముతో రావణుని సీతాపహరణము, జటాయు హరణం , సీతావియోగము . ఈ ఘటనలన్నీ ఒక విధమైన దుఃఖదాయకమైన ఘట్టములు . ఈఘట్టములలో ముఖ్యపాత్రలు శ్రీరాముడు, సీతాదేవి , వానరులు . వీరందరూ దుఃఖ సముద్రములో వుంటారు . ఈ మాట శ్రీరాములవారి ద్వారానే వింటాము.

**" రాజ్యాద్భ్రంశో వనేవాసః**
**సీతానష్టో హతో ద్విజః**
**ఈదృశీయమ్ మమా లక్ష్మీ.... !"**

" రాజ్యము పోయి వనములో వున్నాను , సీతను కూడా నష్టపోయితిని , మిత్రుడు ( జటాయువు) చనిపోయెను. ఇట్టి నా దురదృష్టము అగ్నినికూడా హరించగలదు. " అని అంటాడు. అదే విధముగా సీతాదేవి కూడా రావణునిచే బంధింపబడి భర్త కోసము దుఃఖములో ఉండెను . రావణుడు అపహరించి తీసుకొనిపోవుచున్నప్పుడు **" ముంచ ముంచేతి బహుశః ప్రవదన్.. "** " ఓ రామా రక్షింపుము రక్షింపుము అని ".. అక్రందింపసాగెను . సీతను వెదుకుచున్న వానర సమూహము కూడా సీత జాడ తెలియక ప్రాయోపవేశమునకు అనగా ఆత్మహత్యా ప్రయత్నమునకు తలపడుతారు. అప్పుడు సంపాతి మాటలద్వార సీతాదేవి లంకాధిపతి అధీనములో లంకానగరిలో వున్నది అని విన్న వానరులు, ఈ మహాసాగరము దాటి ఎవరు లంక చేరగలరు అనే ఆలోచనలోపడతారు. అప్పుడు జాంబవంతుడు హనుమంతునితో ఇట్లు చెపుతాడు:

**స త్వం కేసరిణః పుత్రః క్షేత్రజో భీమవిక్రమః**
**మారుతస్యౌరసః పుత్రః తేజసా చాపి తత్సమః**
**త్వం హి వాయుసుతో వత్స ప్లవనేచాపి తత్సమ:**

" నీవు కేసరి పుత్రుడవు ,నిరుపమైన పరాక్రమము గలవాడవు నీవు తేజస్సునందు వాయుదేవునితో సమానమైనవాడవు .. " ఈ విధముగా ప్రోత్సహింప బడిన పిమ్మట హనుమంతుడు సీతాన్వేషణార్థం సాగరము దాటుటకు సిద్ధమౌతాడు.

ఆ ఘట్టమునుంచి సుందరాకాండలో ప్రతిసన్నివేశముతో మనస్సు దుఃఖద్వారము నించి శాంతిద్వారానికి చేరుతుంది. **"తతస్తే ప్రీతిమనసః సర్వే వానరపుంగవాః** " లంకాపురి నుంచి వచ్చిన హనుమంతునిచూసి వానరులందరి మనస్సు ప్రీతి పొందినది . హనుమంతుని మాటలతో సీతాదేవి శాంతి పొందినది . **" జగామ శాంతిం మమ మైథిలాత్మజా.."** అని హనుమంతుడు శ్రీరాములవారికి చెపుతాడు ; రామలక్ష్మణులు కూడా ఊరట చెందినట్లు అని గ్రహించి **" తౌ జాతాశ్వాసౌ రాజపుత్రౌ విదిత్వా తచ్చాభిగ్యానం రాఘవాయ**

**ప్రదాయ !** " , హనుమంతుడు శ్రీరాములవారికి చూడామణిని ఇస్తాడు . అంటే హనుమంతుని చెప్పినమాటలతో శ్రీరాములవారుగూడా శాంతి పొందిరి అనితాత్పర్యము . ఈ ఘటనలకి ముఖ్యకారకుడు హనుమంతుడు. ఈ ఘట్టములను తన కధా విధానముతో సుందరాకాండలో అత్యంత సుందరముగా చిత్రీకరిస్తాడు వాల్మీకి మహాకవి . అందుకనే పెద్దలు చెపుతారు ఈ విధముగా :

**సుందరే సుందరో రామః**
**సుందరే సుందరో కపిః**
**సుందరే సుందరీ సీతా**
**సుందరే కిం నసుందరం**

సుందరకాండలో ముఖ్యుడు హనుమంతుడు . హనుమంతుడు రామాయణ కథలో ప్రవేశించిన మొదటి ఘట్టములోనే శ్రీరాములవారు అంటారు " ఇతని మాటలాడు విధానము బట్టీ ఇతడు అన్ని వేదములూ చదివినవాడని తెలియుచున్నది " అని . మొదటి ఘట్టమునుంచి చివరి ఘట్టము వరకూ హనుమంతుని వాక్చాతుర్యము అన్నిఘట్టములలో కనిపిస్తుంది . తరువాత సీతాన్వేషణమునకు పంపుతూ సుగ్రీవుడు హనుమంతునితో అంటాడు **" త్వయ్యేవ హనుమాన్ అస్తి బలం బుద్ధిః పరాక్రమః "** . లంకానగరిలో మహాసాగరము దాటి వచ్చిన హనుమంతుని, రాముని దూతగా గ్రహించిన సీతాదేవి అంటుంది హనుమంతునితో **" విక్రాంతః త్వమ్ , సమర్థః త్వమ్ , ప్రాజ్ఞః త్వమ్ "** , వానరోత్తమా ! నీవు విక్రాంతుడవు , సమర్థుడవు , ప్రాజ్ఞుడవు !" అని . సీతాదేవి కనపడినది అని తెలిసినప్పుడు శ్రీరాములవారు అంటారు , **" కృతా హనుమతా కార్యం"** " హనుమంతుడు కార్యము సాధించాడు " అని . యుద్ధకాండలో ఇంద్రజిత్ బ్రహ్మాస్త్రముతో శ్రీరాముడు లక్ష్మణునితోసహ చాలా మంది యోధులు మూర్ఛితులైనపుడు విభీషనుడు హనుమంతుడు యుద్ధరంగంలో తమ వీరులను వెదుకుతూ వున్నపు డు , విభీషణుడు ఇంకా ప్రాణములతోవున్న జాంబవంతుని దగ్గర చేరుతాడు. ఆప్పుడు జాంబవంతుడు విభీషణుని అడిగిన మొదటి ప్రశ్న " హనుమంతుడు క్షేమమా ? " అని . ఆశ్చర్యపోయిన విభీషణునితో జాంబవంతుడు అంటాడు " హనుమంతుడు క్షేమముగావుంటే మనము లేకున్నా పరవాలేదు , హనుమంతుడు లేకుంటే మనము వున్నా లేనట్లే ! " అని . ఆఖరి ఘట్టములో హనుమంతుడు శ్రీరాములవారిని తనని రామభక్తునిగా అశీర్వదింపమని అడుగగా శ్రీరాములవారు హనుమంతునితో ఇలా అంటారు:

**యావత్ రామకథా వీరా చరిష్యతి మహీతలే**
**తావత్శరీరే వత్స్యంతి ప్రాణా మమ న సంశయః**

" ఈ రామ కధ ఈమహీతలములో చెప్పబడునంతకాలము సంశయములేకుండా నీ కీర్తి దానిలోభాగముగా వుండును " అని .

ఓం తత్సత్ !

# ఓమ్
# సుందరాకాండ కథ
( వాల్మీకి రామాయణము అనుసరించి)

## ధ్యానమ్

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే !!
అగజానన పద్మార్కం గజాననమహర్నిశమ్
అనేకదంతం భక్తానాం ఏకదంతముపాస్మహే !!

యాకుందేందు తుషారహారధవళా యశుభ్రవస్త్రావృతా
యా వీణావరదండమండితకరా యా శ్వేత పద్మాశనా !
యా బ్రహ్మాత్యుతశంకరప్రభృతిభిః దేవైః సదా పూజితా
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేషజాద్యాపహా !!

కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్
ఆరుహ్యా కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్ !
వాల్మీకేర్మునిసింహస్య కవితా వనచారిణః
శృణ్వన్ రామకధానాదం కో న యాతి పరమాంగతిమ్!!

అంజనానందనం వీరం జానకీ శోకనాశనమ్
కపీశమ్ అక్ష హంతారం వందే లంకా భయంకరమ్
అమీషకృతమార్తాండం గోష్పదీకృత సాగరమ్
తృణీకృత దశగ్రీవం ఆంజనేయం నమామ్యహమ్

యత్ర యత్ర రాఘునాధకీర్తనం తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్
భాష్పవారి పరిపూర్ణలోచనం మారుతిం నమత రాక్షసాంతకమ్ !!

*****



**తతో రావణ నీతాయాః శీతాయాః శత్రుకర్శనః !**
**ఇయేష పదమన్వేష్టుమ్ చారణాచరితేపధిః !!**
**( సుందరకాండలో మొదటి శ్లోకము )**

తా!! శత్రుకర్శనుడగు హనుమంతుడు రావణునిచే అపహరింపబడిన సీతను వెదుకుటకై చారణులు సంచరించు ఆకాశమార్గమున పయనించుటకు నిశ్చయించుకొనెను

# ఓమ్

# సుందరాకాండ కథ

( వాల్మీకి రామాయణము అనుసరించి)

కథాంశము: వనవాసములో భార్యను పోగొట్టుకొని కష్టములలో ఉన్న శ్రీరామునకు , అపహరింపబడి అశోకవనములో దుఃఖితురాలై రావణుని బంధనములోనున్న సీతాదేవికి హనుమంతుడు మనశ్శాంతిని కలగించుట

## సీతాన్వేషణం

( వాల్మీకి సుందరాకాండ 1 నుంచి 15 స్వర్గలు)

జాంబవంతునిచే ప్రేరేపింపబడిన హనుమంతుడు రావణునిచే అపహరింపబడిన సీతను వెదుకుటకై చారణులు సంచరించు ఆకాశమార్గమున పయనించుటకు నిశ్చయించుకొనెను .

దుష్కరమైన , సాటిలేని కార్యమును సాధింప సెంచిన హనుమంతుడు వృషభరాజమువలె రాజిల్లుచుండెను. సూర్యునికి , ఇంద్రునికి , వాయుదేవునికి , బ్రహ్మదేవునకు, ఇతర దేవులకు అంజలి ఘటించి పయనించుటకై సిద్ధమైన వానర శ్రేష్టుడైన హనుమంతుడు , ఇతర వానరులతో ఇట్లసెను . " రామునిచే వదిలిన బాణమువలె త్వరితముగా రావణునిచే పాలింపబడు లంకకు పొయెదను. అక్కడ జనకుని కూతురగు సీత జాడ కనపడనిచో అదేవేగముతో సురలోకమునకుపొయెదను. అక్కడకూడా సీతా దర్శనము కానిచో రాక్షసరాజును బంధించి తీసుకు వచ్చేదను. ఎమైనను సరే కార్యము సిద్ధించెదను ". . ఈవిధముగా చెప్పి హనుమంతుడు అతివేగముగా అంతరిక్షమునకు ఎగసెను.

అతి వేగముగా పయనించుచున్న హనుమంతుని చూచి దేవతలు దానవులు గంధర్వులు ఆయనపై పుష్పవర్షములు కురిపించిరి. రామకార్య సిద్ధికి పయనించుచున్న హనుమంతునికి సూర్యకిరణములు తాపమును కలిగించలేదు. వాయుదేవుడు కూడ చల్లగా వీచుచు హనుమంతుని సేవించెను.

అట్లు పయనించుచున్న హనుమంతుని చూసి సాగరుడు తనలో దాగి యున్నమైనాక పర్వతమును హనుమంతునికి సేవ చేయుటకు కోరెను . అంతట ఆ మైనాక పర్వతము , ప్రసన్నమైన మనస్సుతో మానుష రూపము ధరించి తన శిఖరముపై నిలిచి ఇట్లు పలికెను. " వానరోత్తమా కష్టమైన పని తలపెట్టితివి , నా శిఖర ప్రదేశమునందు నిలిచి , కొంతకాలము విశ్రమింపుము . ఇచట కొంత తడవు ఆగి అలసట తీర్చుకొనుము. మా ప్రేమని ఆదరించి మా పూజలు అందుకొనుము . ఓ ! కపిసత్తమా! నీ దర్శనముచే నేను ఆనందభరితుడనైతిని. " . ఈ మాటని విని కపివరుడు మైనాకునితో ఇటుల పలికెను " మీ మాటలతోనే ప్రీతిపొందితిని . అతిథ్యము స్వీకరించినటులనే భావింపుడు . కార్యకాలము గడిచిపొవుచున్నది. పగలు గడిచిపొవుచున్నది. ప్రతిజ్ఞ తీసుకున్నవాడను . మార్గమధ్యమున ఆగుటకు వీలులేదు. ". హనుమంతుడు ప్రసన్నముఖముతో , ఇట్లు పలికి తన హస్తముతో మైనాకుని స్పర్శించి ఆకాశమునకు ఎగిరిపోయెను . ఈ విధముగా రెండవసారి కష్టమైన కార్యమును అవలీలగా సాధించి ముందుకు పోయిన హనుమంతుని , దేవతలు సిద్ధులు మహర్షులు ప్రశంసించిరి

అపుడు సముద్రమధ్యములో సురసాదేవి రాక్షసరూపములో హనుమంతుని అడ్డగించి ఇటుల పలికెను " వానరేశ్వరా దేవతలు నిన్ను నాకు ఆహారముగా పంపితిరి . నేను నిన్ను భక్షించెదను . నానోటిలో



**త దృష్ట్వా వ్యాదితమ్ త్వాస్యం వాయుపుత్రః సుబుద్ధిమాన్ !!**
**దీర్ఘజిహ్వామ్ సురసయా సుఘోరం నరకొపమమ్ !**
**సు సంక్షిప్యాత్మనః కాయం బభూవాంగుష్టమాత్రకః !!**

తా !! బుద్ధిశాలి అయిన హనుమంతుడు దీర్ఘజిహ్వామై నరకప్రాయముగా వున్న సురస నోరుని చూచి సమయస్ఫూర్తితో తనకాయమును చిన్నదిగా చేసి అంగుష్టమాత్రుడై మారుతి వెంటనే ఆమె నోటిలో ప్రవేశించి ....

ప్రవేశింపుము ". బుద్ధిశాలి అయిన హనుమంతుడు దీర్ఘజిహ్వపై నరకప్రాయముగా, అతి పెద్దగావున్న సురస నోరుని చూచి సమయస్ఫూర్తితో తనకాయమును చిన్నదిగా చేసి అంగుష్ఠమాత్రుడై , వెంటనే ఆమె నోటిలో ప్రవేశించి , చిటికలో బయటకు వొచ్చి , అంతరిక్షములో నిలిచి ఇటుల పలికెను . " దాక్షాయిణీ నీకు నమస్కారము . నీ నోటిని ప్రవేశించితిని . నీకు ఇచ్చిన వరము గూడ సత్యమైనది . ఇంక సీతాదేవి ఎక్కడ వున్నదో అచటికి వెళ్ళెదను.". ఈ విధముగా మూడవసారి హనుమంతుడు కష్టమైన కార్యమును అవలీలగ సాధించుటను చూచి, ప్రాణులన్నియు "బాగు బాగు" అని ప్రశంసించిరి .

ఆకాశమున ఎగురుచున్న హనుమంతుని చూచి, సింహిక అను రాక్షసి మేఘమండలమువలె గర్జించుచూ హనుమంతుని మీదికి విజృంభించెను . హనుమంతుడు తన వాడిగోళ్ళతో సింహికయొక్క అయువు పట్టువును చీల్చి చంపి వెంటనే అకాశమునకు ఎగసెను . వానరునిచేత చంపబడిన సింహికను చూచి ఆకాశమున చరించు సిద్ధ గంధర్వ చారణులు ప్లవగోత్తముడగు హనుమంతునితో ఇట్లనిరి . " ఈ రాక్షసిని హతమొనర్చి నీవు ఒక అద్భుత కార్యమొనర్చితివి . నీవు నీకు ఇష్టమైన కార్యము తప్పక సాధించెదవు " .

పిమ్మట పరాక్రమవంతులలో శ్రేష్టుడైన హనుమంతుడు , మహా సముద్రమును దాటి లంకను చేరెను , శ్రీరాముని కార్యసాధనయందు నిమగ్నమైన హనుమంతుడు గిరి శిఖరముపై నిలిచి , క్షణకాలము ఇటుల ఆలోచింపసాగెను . “ ఏ విధమైనాగాని కనపడీ కనపడని రూపములో , ఈ మహ కార్యము సాధించుటకొరకు ఈ రాత్రియందే ప్రవేశింపవలెను . దుర్గమమైన రావణపురిని రాత్రి ప్రవేశించి అన్ని భవనములలో జానకీ దేవి కొరకు గాలించెదను”.

మహాబలశాలి అయిన హనుమంతుడు లంకానగరిలో ప్రవేశించుచుండగా లంకాధిదేవత లంకిణి హనుమంతుని చూసెను. రావణపాలిత అయిన లంక ( లంకిణి) హనుమంతునిచూచి భయంకరమైన నాదమొనర్చుచూ ఇటుల పలికెను . " నీ వెవరవు ? ఏ కార్యముకొరకు ఇచటికి వచ్చితివి ? ప్రాణములు వున్నపుడే నిజము తెలుపుము " . మేధావి మరియు బలవంతుడైన హనుమంతుడు అమెతో ఇట్లు పలికెను. " మేడలతో , ప్రాకారములతో, తోరణములతో వున్న లంకానగరమును చూడవలెను అని మిక్కిలి కుతూహలముతో ఉన్నాను. అందులకే నేను ఇచటికి వచ్చితిని. నగరము చూసిన పిమ్మట నేను వచ్చినరీతిసే వెళ్ళిపోయెదను". పిమ్మట లంకాధిదేవత భయంకరమైన మహధ్వని చేసి కపివరుని తన చేతితో బలముగా కొట్టెను. లంకాధిదేవత బలముగా కొట్టగా, కపిశ్రేష్టుడు , మహావీరుడైన హనుమంతుడు ఒక మహానాదము గావించి, క్రోధమూర్చితుడై తన ఎడమ చేతి వేళ్ళను ముడిచి ఆమెపై ఒక దెబ్బవేశెను . ఆ దెబ్బకు ఆమె వికృతమైన చూపులతో వెంటనే భూమిపై పడిపొయెను . అపుడా రాక్షసి గర్వమువీడి గద్గదస్వరముతో హనుమంతునితో ఇట్లుపలికెను . "ఓ! కపీశ్వరా అనుగ్రహింపుము , కాపాడుము . నీ పరాక్రమము చేత జయింపబడితిని . ఓ కపీశ్వరా ! వినుము . నేను చెప్పెడి మాట తథ్యము. పూర్వము బ్రహ్మదేవుడు నాకొక వరమునొసగెను . అది ఏమనగా..! ఒక వానరుడు నిన్ను తన పరాక్రమముచే జయించినపుడు , రాక్షసులకు కీడు మూడునని తెలుసుకొనుము . ఓ! సౌమ్యుడా ! నీ దర్శనమగుటవలన ఆ సమయము ఆసన్నమైనటులనే అని తెలియుచున్నది . ఓ! కపిశ్రేష్టా ! రావణుడు పాలించుచున్న ఈ లంకానగరిలో యదేచ్ఛగా ప్రవేశించి నీవు తలపెట్టిన కార్యక్రమములు అన్నింటిని చేసికొనుము ". ఆ విధముగా మహతేజశాలియు , కపివరుడు అయిన హనుమంతుడు ఉత్తమురాలు మరియు కామరూపిణి అయిన లంకిణిని తన పరాక్రమముచే జయించి , లంకా నగరిలో ప్రవేశించెను .



**“ పపాత సహసా భూమౌ వికృతానన దర్శనా “**

తా !! ఆమె వికృతమైన చూపులతొ వెంటనే భూమిపై పడిపోయెను

లంకా నగరిలో పవనాత్మజుడు సీతాదేవి జాడలకై అన్ని భవనములనూ వెదుకుచూ ముందుకుసాగెను. కాని మిక్కిలి సౌందర్యవతి , ధర్మ మార్గముననుసరించునట్టియు, రాజవంశమున జన్మించినట్టియు , వికసించిన లతవలె రూప సౌభాగ్యముగలదియు అగు సీతాదేవిని మాత్రము అతడు చూడ లేదు . నానావిధములైన రంగులుకల వస్త్రములు , పూలమాలలు ధరించిన వారును, వివిధరకములైన వేషభూషణములతో విరాజిల్లువారును, కంబళిపై సయనించుచున్నవారును అగు వేలాది సుందరీమణులను అతడు గాంచెను . రావణుని భార్యలలో మంచి కులము కానిది , రూపములేనిది , సమర్ధతలేనిది, సేవలకు అర్హత లేనిది , బుద్ధిహీనురాలు గాని , భర్తను మరులు గొల్ప జాలనిదియు అగు స్త్రీ లేనే లేదు !! . హనుమంతుడు దుఃఖముతో ఇట్లు చింతించెను . "సీతామాత ఉత్తమ గుణ సంపన్నురాలు . మహాత్ముడైన రావణుడు సీతాదేవి ఎడల చేయకూడని పని చేసినాడు" .

అతి జాగ్రతతో సీతకొరకై వెదుకుచున్న హనుమంతుడు స్ఫటికములతో , రత్నములతోనూ భూషితమైన ఒక శయనాశయమును చూసెను . అచటి కాంతలలో మిక్కిలి సౌందర్యవతియగు ఒక స్త్రీ , ప్రత్యేకముగా ఏర్పరచబడిన శయ్యపై నిద్రించుచుండెను. ఆమెను కపివరుడు చూచెను . మారుతాత్మజుడు సర్వాలంకార శోభిత అయిన , రూపయౌవ్వన సంపదలతో గల ఆమెను చూచి , ఆమె సీతయే అని తలంచెను . సీత కనపడినదని భావించి ఆనంద భరితుడై కోతివలెనే కుప్పిగంతులువేసెను . కాని వెంటనే తన ఆలోచనని మార్చి , సీతాదేవిని గురించి వేరొకవిధముగా సరియైన ఆలోచన చేయసాగెను . ప్రియుని విరహములోనున్న సీత ఇటుల నిద్రించుట అసంభవము . ఆమెకు అన్నపానాదుల మీద , అలంకరణలపైనా మనస్సు పోదు . కనుక ఈమె సీతకాదు అని నిశ్చయించుకొని కపివరుడు మరల అన్వేషణ మొదలు పెట్టెను .

హనుమంతుడు వికృతులు , వివిధాకారములుగలవారును, అంగవికారము గలవారును అగు రాక్షసస్త్రీలను గాంచెను. కాని అయనకు సీత జాడ కనపడలేదు . సాటిలేని సౌందర్యము కల విధ్యాధర స్త్రీలు అచట కనపడిరి. కాని సీత జాడ కనపడలేదు పూర్ణ చంద్రబింబము వంటి, అందమైన ముఖములు గలవారు, మంచి రూపవైభవము గలవారు అగు నాగ కన్యలు హనుమంతునికి కనపడిరి. కాని సీత జాడ కనపడలేదు రావణునిచే బలాత్కారముగా తీసుకు రాబడిన నాగకన్యలు మారుతి చూచెను కాని సీత జాడ కనపడలేదు .

జానకీ జాడ గానక కపివరుడు తనలో తాను ఇట్లనుకొనెను "సీతాదేవి జాడను తెలిసికొనకుండా సుగ్రీవుని చూచుట నా వలన కాని పని . రామ పత్నియు యశస్విని అగు సీతాదేవి కనపడువరకు ఈ లంకాపురమును మరీ మరీ గాలించెదను . మహా వృక్షములతో నిండి , ఎదురుగా కనపడుచున్న , ఈ అశోక వనమును ఇంతవరకు నేను గాలించలేదు , దీనిని ఇపుడు నేను గాలించెదను ". మహాతేజశాలి అయిన హనుమంతుడు , క్షణకాలము సీతాదేవిని మనస్సులో ధ్యానించి , రావణ భవనము నుండి అశోకవన ప్రాకారము మీదికి దుమికెను .

ఒక శింశుపా వృక్షము కొమ్మలపై పుష్పములతో విరబూచియుండెను . చక్కని మొగ్గలతో చిగుళ్ళతో మనోహరముగా వుండెను . దట్టమైన ఆకులతో అలరారుచున్న శింశుపావృక్షముసెక్కి , మారుతి ఇట్లు తలంపసాగెను " దుఃఖభరితురాలైన సీతాదేవి రాముని దర్శించుటకై ఎదురుతెన్నులు చూచుచూ ఇటూ నటూ సంచరించుచూ ఇటు వచ్చినచో ఆమెను నేను చూచెదను గాక " . మహాత్ముడైన హనుమంతుడు ఇట్లు ఆలోచించి , సీతా దర్శనమునకై నిరీక్షించుచూ, బాగుగ పుష్పములతో వున్న వృక్షముపై , దట్టమైన ఆకుల మధ్య దాగినవాడై , నలువైపుల పరికించి పరికించి చూడసాగెను.

అపుడు హనుమంతుడు మలిన వస్త్రములు ధరించి , రాక్షస స్త్రీలచే చుట్టబడి వున్నఒక స్త్రీని చూచెను. ఆమె ఉపవాసములచే కృశించినదై , మాట మాటకీ నిట్టూర్పులు విడుచుచూ శుక్లపక్షము ప్రారంభములోని నెలవొంకవలెనుండెను . విశాలాక్షియూ , రాజపుత్రీ వలె నున్న ఆమెను పరికించి , తాను గమనించిన లక్షణములు బట్టి ఆమె సీతయేనని నిశ్చయించుకొనెను " ఈ దేవి అంగప్రత్యంగ సౌష్టవము గలది . శ్రీరాముడు పురుషమోహనకారుడు. వీరు ఒకరికి ఒకరు తగినవారు . ఆయన మనస్సంతయూ సీతాకృతిచే నిండియున్నది. ఆమె మనస్సునందు ఆయన రూపమే పరిపూర్ణమైవున్నది . ఆ కారణమువలననే వీరు జీవించియున్నారు. ఆమెకు దూరమైనాగాని శోకములో నున్న శ్రీరాముడు ధైర్యముతో కష్టమైన పనులు తలపెట్టుట ప్రశంసనీయము. ఒకవేళ శ్రీరాముడు సంకల్పించినచో, ఈమె కొరకై సముద్రములతో చుట్టబడిన ఈ భూమియేగాక అన్ని లోకములనూ తలక్రిందులు గావించగలడు. అయన అట్లు చేసినచో అది కూడ తప్పుకాదని నాకు అనిపించుచున్నది" . ఈ విధముగా ఆలోచించుచూ హనుమంతుడు రామలక్ష్మణులకు మనస్సులోనే నమస్కరించి , సీతాదర్శనముతో ఆనంద భరితుడై హనుమంతుడు ఆకులలోనే దాగివుండెను.



# సీతా రావణ సంవాదము – త్రిజటా స్వప్నం
( వాల్మీకి సుందరాకాండ 16 నుంచి 27 స్వర్గలు )

అపుడు వేదవేదాంగములందు నిష్ణాతులు, ప్రముఖ యజ్ఞములను చేసినవారును అయిన బ్రహ్మరాక్షసులు వుదయమున చేయుచున్న బ్రహ్మ( వేద) ఘోషలను హనుమంతుడు వినెను . వారు మంగళవాద్యములతో , మనోహరమైన శబ్దములుకల స్తోత్రములతో మహాబలవంతుడైన రావణుని మేల్కొనిపిరి. పిమ్మట రావణుడు సర్వాభరణ భూషితుడై నూతన శోభలతో తేజరిల్లుచూ అశోకవనములో ప్రవేశించెను . రూపయవ్వనములతో గూడియున్న , ఆభరణములను ధరించియున్న, రాక్షసులకు ప్రభువైన , రావణుని చూసిన వెంటనే జనక రాజ సుతయగు సీతాదేవి వెనుగాలిలో అరటిచెట్టువలె కంపించసాగెను . పతివ్రతయూ , తపోనిష్టలోనున్నదియు , దుఃఖితయు , దీనావస్థలోనున్నదియు అగు సీతాదేవికి , రావణుడు మధురవచనములతో తన మనోభావములను ప్రకటించెను. " సర్వాంగసుందరీ , సద్గుణ సంపన్నా, సర్వలోకమనోహరీ , నేను నిన్ను ప్రేమించుచున్నాను. ఓ! ప్రియురాలా నన్ను ఆదరింపుము. "

సీతాదేవి , ఒక గడ్డిపరికను మధ్యలో వుంచి , ఇట్లు పలికెను . " నీ మనస్సుని నా మీదినుంచి తొలగించి , నీ కాంతలపై మరల్చుము . సాధు ధర్మములు తెలిసికొనుము, సాధు ధర్మములు ఆచరింపుము . నిశాచరా! నీ భార్యలవలెనే ఇతరుల భార్యలుకూడా రక్షింపదగినవారని గ్రహింపుము . శరణుగోరినివారిని అనుగ్రహించునట్టి శ్రీరాముని ప్రసన్నుని చేసికొనుము . నీవు జితేంద్రియుడవై నిర్మల మనస్సుతో నన్ను ఆయనకు ( శ్రీరామునకు) అప్పగింపుము . ఓ! రావణా నేను చెప్పినటులగా నీవు శ్రీరామునకు నన్ను సమర్పించినచో నీకు మేలు కలుగును, లేనిచో మరణము తప్పదు ".

సీతాదేవి పలికిన పరుష వాక్యములను విని ఆ రాక్షసాధిపుడు రూప సౌభాగ్యములుకల సీతాదేవితో ఇట్లుపలికెను . " ఓ ! మైథిలీ ! నాతో పలికిన ప్రతి వాక్యమునుకు నిన్ను దారుణమైన వధ చేయవచ్చును . ఓ! వరవర్ణినీ ! నీకు రెండు మాసములు గడువు ఇచ్చియుంటిని. దానికి నేను కట్టిబడియున్నాను . తదనంతరము నీవు నాదానవగుము. ఈ రెండు మాసముల వ్యవధిలోపల నీవు నన్ను భర్తగా అంగీకరింపనిచో వెంటనే నా ప్రాతఃకాల భోజనమునకు వంటశాలలో నిన్ను ముక్కలు ముక్కలుగా గావింతురు . ఓ! రాక్షసిలారా ! మీరందరూ కలిసి మంచిమాటలతోగాని, భయ వచనములతో గాని సామ దాన భేధోపాయములచే గాని చివరకు దండోపాయముచే గాని వెంటనే సీతాదేవి నా వశమగునటుల చూడుడు ". శత్రువులను పీడించునట్టి రావణుడు ఇట్లు మైధిలితో పలికి, రాక్షసస్త్రీలకు ఆజ్ఞ ఇచ్చిన పిమ్మట అచటినుండి వెడలిపోయెను.

వికృతాననలైన రాక్షస స్త్రీలు , సీతాదేవి దగ్గర చేరి పరుషమైన భయమునుపెట్టు వాక్యములతో గదుముచూ పలికిరి. " రాక్షసేశ్వరుడు అయిన రావణుడు ముల్లోకముల సంపదలకి అధికారి. ఆయనకి భార్యవై హాయిగా విహరింపుము."



**ద్వౌ మాసౌ రక్షితవ్యౌ మే యో వధిస్తే మయాకృతః !**
**తతశ్శయనమారోహ మమ త్వం వరవర్ణినీ !!**

తా !! ఓ వరవర్ణినీ నీకు రెండు మాసములు గడువు ఇచ్చియుంటిని . దానికి నేను కట్టిబడియున్నాను . తదనంతరము నీవు నాదానవగుము

ఆ రాక్షస స్త్రీల మాటలువిని సీతా దేవి ఇట్లు పలికెను .

**దీనో వా రాజ్యహీనోవా యో మే భర్తా స మే గురుః !**
**తం నిత్యమనురక్తాస్మి యధా సూర్యం సువర్చలా !!**

" దీనుడైననూ , రాజ్యహీనుడైననూ అతడే నా భర్త , నాకు గురువు . సువర్చలాదేవి సూర్యునియందువలె, సర్వదా నేను నా పతియెందే అనురక్తురాలను " . ఇట్లు చెప్పి సీతాదేవి పొరలి వచ్చుచున్న కంటి నీటిని తుడుచుకొనుచూ శింశుపావృక్షముయొక్క మూలకు జరిగెను అట్లు శింశుపావృక్షము సమీపమునకిచేరి శోకములో మునిగియున్న సీతాదేవిని ఆ రాక్షస స్త్రీలు చుట్టుముట్టిరి. కౄరస్వభావములుగల రాక్షస స్త్రీలు మిక్కిలి భీతిని గొలుపుచూ పరుషములైన పలుకులు పలుకుచుండగా వారి మాటలనువిని జనకాత్మజ విలపింపసాగెను. "మహాశోకములో మునిగియున్న నాకు జీవితము చాలించుటకు కోరికగా వున్నది. ఈ రాక్షస స్త్రీల అధీనములోవున్న నేను శ్రీరాముని చేరజాలను.". అపుడు ఘోరమైన రాక్షస స్త్రీలు ఈ విధముగా సీతాదేవిని భయపెట్టుట చూసి ఇంత వరకు నిదురించుచున్న త్రిజట అను వృద్ధరాక్షసి ఇట్లుపలికెను . " మిమ్ములను మీరే తినిపేయుడు , మీరు సీతను భక్షింపజాలరు . ఈమె జనకుని బిడ్డ . దశరధుని కోడలు . నేను ఒక కలచూచితిని వినుడు . అది భయంకరము గగుర్పాటు కలిగించునది. అది రాక్షస నాశనము ఆమె భర్తయొక్క జయము సూచించున్నది . నేను కలలో మంచి వస్త్రములు ధరించి సాగరమధ్యమునున్న పర్వతముపై కూర్చొనివున్న సీతను చూచితిని . సూర్యునకు , సూర్యకాంతికి భేదము లేనట్లు శ్రీరామునకి సీతాదేవికిగల సాంగత్యము విడదీయరానిది . ఈ స్వప్నములో విష్ణుపరాక్రమముగల రాముడిని సోదరుడైన లక్ష్మణునితో , భార్య సీతాదేవితో చూచితిని. మహాతేజోవంతుడైన శ్రీరాముని సురాసురలెవ్వరూ జయింపజాలరు. స్వర్గమును పాపజనులు చేరజాలనట్లు , రాక్షసులు కూడా శ్రీరాముని జయింపజాలరు. శ్రీరామునివలన రాక్షసులకు ఘోరమైన ఆపద వచ్చిపడినది . జనక రాజపుత్రియగు మైధిలికి నమస్కరించినచో ఆమె ప్రసన్నురాలగును. రాక్షసులను గొప్ప ఆపదినుంచి రక్షించుటకు ఈమెయే సమర్ధురాలు" ఈ విధముగా త్రిజట చెప్పిన మాటలు విని రాక్షస స్త్రీలు భయపడిరి.

శోకాకుల అయిన సీతాదేవి తన దీన స్థితిని గురించి అనేకవిధములుగా ఆలోచించి తనజడను వుచ్చుగవేసికొని " నేను ఈ జడతో ఉరివేసికొని శీఘ్రముగా యమసదనము చేరెదను " అని తలెచెను. పిమ్మట సుకుమారి అయిన సీతాదేవి చెట్టుకొమ్మని పట్టుకొని నిలబడి శ్రీరాముని , లక్ష్మణుని , తన వంశమును స్మరింపసాగెను . అపుడు శోకముని తొలగించు , ధైర్యమునుకూర్చునవి అగు ,సత్ఫలదాయకములగు అనేక శుభ శకునములు గోచరించెను.



# హనుమనుమంతుడు సీతా దేవి సంభాషణ

( వాల్మీకి సుందరాకాండ ౧౯ 28  నుంచి 41 స్వర్గలు )

హనుమంతుడుకూడా ప్రశాంతముగా సీతాదేవి చెప్పిన మాటలు , త్రిజట చెప్పిన మాటలు  రాక్షసులు చెప్పిన మాటలు పూర్తిగా వినెను  " కొద్దిగా మిగిలియున్న ఈ రాత్రిసమయములోనే నేను ఈమెను ఓదార్చకున్నచో ఈమె తన  జీవితము చాలించుట తథ్యము .  ఇందులకు ఏమాత్రము సందేహములేదు " . బుద్ధిగల హనుమంతుడు ఇట్లు పలువిధములుగా ఆలోచించి   సీతాదేవికి వినిపించునట్లు మధుర వచనములతో శ్రీరాముని కథ పలికెను . " ఇక్ష్వాకు వంశములో  దశరథుడను మహారాజు అనేక రథాశ్వగజ బలములు కలవాడు ,  మహాకీర్తి గలవాడు, పుణ్యాశీలుడు .   శ్రీరాముడు ఆయన పుత్రులలో జ్యేష్ఠుడు , చంద్రునివలె ప్రసన్న ముఖము కలవాడు , జ్ఞాన స్వరూపుడు, ధనుర్ధారులలో శ్రేష్టుడు,   మరియు ఆ దశరథమహారాజునకు అత్యంత ప్రియమైనవాడు  .  వృద్ధుడైన తండ్రిమాట  అనుసరించి సత్యసంధుడు వీరుడు  అయిన శ్రీరాముడు భార్య అయిన సీతాదేవితో మరియు సోదరుడైన లక్ష్మణునితో  వనవాసమునకు వెళ్ళెను . అచట రావణుడు దండకారణ్యములో ఖరదూషణుల వధ విని కృద్ధుడై ,  మాయా జింక రూపము ధరించిన మారీచుని  సహాయముతో , శ్రీరాముని మోసగించి  జానకీదేవిని  అపహరించెను.  శ్రీరాముడు సాధ్వి అయిన సీతాదేవిని వెదుకుచూ , మార్గములో వనమునందు సుగ్రీవుడను  వానరుడిని మిత్రునిగా పొందెను.   సుగ్రీవుని ఆదేశానుసారముగా వేలకొలదీ వానరులు అన్ని దిక్కులయందు ఆమెను వెదుకుచున్నారు .  నేను సంపాతి వచనముల బట్టి విశాలాక్షియగు సీతాదేవి కొరకై నూరు యోజనముల సముద్రము దాటి  వచ్చితిని.  ఏట్టి రూపము , ఏట్టి వర్ణన , ఏట్టి చిహ్నములు శ్రీరాముని ద్వారా  వింటినో అటువంటి  ఆమెను నేను చూసితిని ".

జానకీ దేవి కపివరుని మాటలను విని ఆశ్చర్యపోయెను. కొమ్మల మధ్య మెరుపు తీగల రాశివలె ప్రకాశించు వానరుని చూచి సీతాదేవి చలించెను .   " బృహస్పతికి నమస్కారము ,  మహేంద్రునకు నమస్కారము , బ్రహ్మదేవునకు    నమస్కారము ,  అగ్ని దేవునకు నమస్కారము . ఈ వానరుడు నా ఎదుట పలికిన వచనములు  తథ్యము అగుగాక , అన్యధా కాకుండుగాక."

ఎర్రని ముఖముగలవాడు , సముచితమైన వేషము ధరించినవాడు ,  సీతాదేవి దుఃఖము చూచి చలించినవాడును అగు హనుమంతుడు  శింశుపా వృక్షము నించి దిగి ఆమెను సమీపించి  నమస్కరించెను " ఓ! వరాననా !  నీవు రుద్రగణములకుగాని ,  మరుద్గణములకు గాని ,  వసుగణములకు గాని  చెందిన దానవా ? నాకు ఒక దేవతవలె  కనిపించుచున్నావు. నీవెవరవు ? సీతాదేవి నీవే అయినచో నీకు శుభమగుగాక , దయతో నాకు తెలుపుము.  నీ లోకోత్తర రూపమును  , దైన్యస్థితిని , తాపస వేషమును బట్టి చూచినచో నీవు నిజముగా శ్రీరాముని పట్టమహిషివే అని నా విశ్వాసము .

.

సీతాదేవి హనుమంతుని మాటలువిని , అతడి రామకీర్తనకు   హర్షితురాలయ్యెను . చెట్టుక్రిందకు దిగిన హనుమంతునితో ఇట్లనెను  " నేను  విదేహ ప్రభువు , మహానుభావుడు అయిన జనకరాజుయొక్క పుత్రికను నన్ను సీత అందురు . నేను ధీమంతుడైన శ్రీరామునికి భార్యను .  మేము దండకారణ్యములొ



**తతో వస్త్రగతం ముక్త్వా దివ్యం చూడామణిం శుభమ్ !**
**ప్రదేయో రాఘవాయేతి సీతా హనుమతే ధదౌ !!**

తా !! అనంతరము సీతాదేవి తన కొంగుముడి విప్పి శుభప్రదమైన చూడామణిని దీసి రామునకు సమర్పింపమని హనుమంతునికి ఇచ్చెను

నివసించునపుడు నన్ను దుష్టరాక్షసుడైన రావణుడు అపహరించి ఇచటికి తీసుకువచ్చెను . రావణుడు నాకు రెండు మాసములు గడువు పెట్టినాడు . గడువు ముగియగానే నేను ప్రాణ త్యాగము చేసెదను ".

వానరశ్రేష్టుడైన హనుమంతుడు దుఃఖముతో క్రుంగిపోవుచున్న సీతాదేవి వచనములు విని ఆమెను ఓదార్చుచూ ఇటుల పలికెను. " ఓ! జానకీదేవీ నేను శ్రీరాముని దూతను . ఆ స్వామి సందేశముతో నీ కడకు వచ్చితిని శ్రీరాముడు కుశలముగా వున్నాడు. నీ కుశలములను అడిగినాడు." శ్రీరాముని దూతగా వచ్చిన హనుమంతునిపై సీతాదేవికి పూర్తిగా నమ్మకము ఏర్పడెను . వారిద్దరూ పరమ విశ్వాసముతో సంభాషింపసాగిరి . " కపివరా ! హరిశ్రేష్టా ! నాకు ప్రియమైన రామకథను వినిపింపుము. ఓ! వానరా ! నాకు ప్రియమైన శ్రీరాముని గుణములను గురించి తెలుపుము "

అపుడు హనుమంతుడు వినుటకు ఇంపగు వచనములతో సంతోషము కలుగునట్లు ఇట్లు పలికెను. "శ్రీరామచంద్రుడు తేజస్సునందు సూర్యుడు , లోకమునకు ఆహ్లాదము కలిగించుటలో చంద్రుడు , సకల లోకాధిపత్యములో కుబేరుడు , పరాక్రమ వైభవమున విష్ణువు, సత్యముగా మధురముగా మాట్లాడుటలో సాక్షాత్తు బృహస్పతియే. అతడు రమణీయ రూప సౌభాగ్యము కలవాడు . మహాతేజశాలి , మధురాకృతిలో మన్మధుడు . నిందింపదగిన వారి యెడ అనువైన సమయమున కోపము చూపించువాడు , సర్వలోకములలో శ్రేష్టుడు, శ్రీరాముని బాహుచ్ఛాయలలో లోకము మనుగడ సాగించును . అట్టి స్వామి " పంపగా నేను దూతగా నీకడకు వచ్చితిని . నీ ఎడబాటుకి కారణముగా శ్రీరాముడు దుఃఖితుడైవున్నాడు. నీ కుశలములు అడిగెను". సీతాదేవి వానరశ్రేష్టుడైన హనుమంతునిద్వారా శ్రీరాముని కధను విని శాంతస్వరముతో మధురవచనములతో ఇట్లు పలికెను. " నీకు శ్రీరామునితో పరిచయము ఏట్లు ఏర్పడినది ? లక్ష్మణుని ఏ విధముగా ఎరుగుదువు . నరవానరుల సమాగము జరిగిన తీరు ఏమి ? రామలక్ష్మణుల చిహ్నములు ఎట్టివి . వాటిని పూర్తిగా వివరింపుము . వాటిని వినుటవలన నా శోకము తొలగును "

సీతాదేవి ఇట్లనగా హనుమంతుడు శ్రీరాముని తత్త్వమును యధాతధముగా వివరించుటకు ఉపక్రమించెను " ఓ ! జానకీ ! శ్రీరాముడు కమలపత్రమువంటి కన్నులుగలవాడు , సర్వ ప్రాణులకు ఆనందము కలగించువాడు , పుట్టుకతోనే అతడు చక్కని దేహసౌందర్యము గుణసంపదయు గలవాడు. ఆయన తేజస్సులో సూర్యునివంటివాడు. సహనమునందు భూమితో సమానుడు , బుద్ధియందు బృహస్పతి ! . యశస్సుచే దేవేంద్రుడు ! . సర్వప్రాణులకు సంరక్షకుడు . విశేషముగా తనను ఆశ్రయించువారిని పరిరక్షించువాడు, ధర్మమును ధర్మప్రవర్తనను రక్షించువాడు. అతడు నాలుగు వర్ణములవారిని రక్షించువాడు. లోకమర్యాదలను తాను పాటించుచూ, ఇతరులచే పాటింపచేయువాడు . సర్వలోకములకు అత్యంత పూజ్యుడు . బ్రహ్మచర్య వ్రతము పాటించువాడు. సాధు పురుషులు ఒనర్చు ఉపకారములను మరవని వ్యవహార జ్ఞాన సంపన్నుడు , లోకకల్యాణముకై కర్మలను ఆచరించువాడు . రాజ విద్యా కుశలుడు , బ్రాహ్మణులను ఆదరించువాడు. సర్వవిద్యా పారంగతుడు . సదాచార సంపన్నుడు. వినయ శోభితుడు. శత్రు భయంకరుడు . యజుర్వేదమునందు పారంగతుడు . ధనుర్వేదము తదితర వేదములు తెలిసినవాడు. వేదములు తెలిసిన వారిచే పూజింపబడువాడు. శ్రీరాముడు సకలైశ్వర్య సంపన్నుడు. సత్యభాషణమునందు ధర్మాచరణమునందు నిరతుడు. ధర్మమార్గమున ధనమునార్జించి పాత్రులకు దానము చేయువాడు. శ్రీరాముని సోదరుడైన లక్ష్మణుడు ఇద్దరు తల్లుల ముద్దుల కొడుకు. అతడు అనురాగముచేతనూ రూపగుణములచేతనూ పూర్తిగా రామునివంటివాడే . ఆ సోదరులిద్దరూ నిన్ను భూతలమంతా వెదుకుచూ , మా సమీపమునకు వచ్చిరి. ఈ విధముగా రామ సుగ్రీవుల మైత్రి బలపడెను. నా పేరు హనుమంతుడు . నేను వారి దూతగా ఇచ్చటికి వచ్చితిని. పవిత్రురాలైన వైదేహీ !

నీవు విశ్వసించుటకై  నీ భర్త అయిన శ్రీరాముని  గుణములు తెలిపితిని . ఓ! దేవీ త్వరలోనే శ్రీరాముడు నిన్ను ఇచటినుంచి  తీసుకొని పోగలడు".

శోకముచే కృశించిన సీతాదేవి  హనుమంతుని చెప్పిన వాక్యములతో  అతనిని విశ్వసించెను  తగిన నిదర్శనములతో అతనిని రాముని  దూతగా భావించి జానకీదేవి అంతులేని సంతోషము పొందెను. ఆ సంతోషములో అందమైన ఆమె కనులనుండి ఆనందాశ్రువులు  ప్రవించెను.  " ఓ ! మహాభాగ్యశాలీ నేను వానరుడను .  మహానుభావుడైన  శ్రీరాముని దూతను .  శ్రీరామ నామాంకితమయిన ఈ వుంగరము చూడుము " .  కపివరుడు ఇట్లు పలికి సీతాదేవికి  అంగులీయకము సమర్పించెను . జానకీదేవి  ఆ కరవిభూషణమగు అంగులీయకుము తీసుకొని , ప్రేక్షించి , భర్తను పొందిన దానివలె మహా అనంద భరితురాలయ్యెను . సీతాదేవి  తన భర్త సందేశ ప్రాప్తిచే సంతోషముతో పొంగిపోయినది.  ప్రియ వచనములతో సమ్మానించుచూ ఆమె కపివరుని ప్రశంసించెను .

" వానరోత్తమా ! నీవు విక్రాంతుడవు , సమర్ధుడవు , పరమ  ప్రాజ్ఞుడవు .

" అందువలననే  నీవు  ఒంటరిగా రాక్షసరాజుల రాజధాని  ప్రవేశింప గలగితివి.  సత్య పరాక్రముడు ధర్మాత్ముడు అయిన శ్రీరాముడు , సుమిత్రానంద వర్ధనుడు మహాతేజశాలి అయిన లక్ష్మణుడు క్షేమముగా వుండుట నా అదృష్టమే !.  శ్రీరాముడు కృద్ధుడైనచో పైకెగసిన  ప్రళయాగ్ని జ్వాలల వలె  సాగరమే హద్దుగాగల సమస్త భూమండలము దహించివేయగల సమర్ధుడు .  అయిననూ  అట్లెందుకు చేయుటలేదు ?  ధర్మముపాలించుటకై రాజ్యము త్యజించు నపుడుగాని , నన్ను నడిపించుచూ అరణ్యము తీసుకువచ్చినపుడుకాని  ఆయన భయపడలేదు .  వ్యధ చందలేదు  . శోకమునకు గురి కాలేదు . ఇపుడుకూడా  ధైర్యముతో వున్నారుగదా ? " .  జానకీదేవి పలికిన  మృదుమధుర వచనములను విని , మహాపరాక్రమశాలి  అయిన మారుతి , వినమ్రుడై , శిరస్సుతో  అంజలి ఘటించి ఇట్లు వుత్తరమిచ్చెను . " నా వచనములు విన్నంతనే రాఘవుడు శీఘ్రముగా వానరభల్లూక గణములతోగూడిన  మహాసైన్యమును వెంటనిడుకొని  రాగలుడు .  ఓ!  దేవీ ! నిత్యమూ సీతా సీతా అని పలవరిస్తూ రాజసుతుడు  మహాత్ముడు అయిన  శ్రీరాముడు నీకై తపించుచున్నాడు . నిన్ను పొందుటకై ధృడమైన  నియమములను పాటించుచున్నాడు " .

హనుమంతునిద్వారా  శ్రీరామచంద్రుని కుశల సమాచారము వినినంతనే  సీతాదేవి ముఖము నిండుచంద్రుని శోభలను పెదజల్లి , హనుమంతుని తో  ధర్మసమ్మతములైన అర్ధవంతములైన వాక్యములతో  ఇట్లు పలికెను . " ఓ! వానరోత్తమా! దుష్టుడైన రావణుడు  నాకు  ఒక సంవత్సరము కాలము  గడువు పెట్టెను .  ఆ సంవత్సరములో  పదియవ నెల గడచుచున్నది . ఇక  రెండు మాసములు మాత్రమే  మిగిలి వున్నవి. కావున కపివరా! లక్ష్మణునితో  వానరసమూహముతో గూడియున్న  నా స్వామిని  వెంటనే ఇచటికి తీసుకురమ్ము.  చాలాకాలమునుండి శ్రీరామునికోసము శోకములో వున్నదానను. తోడ్కొనివచ్చి నాకు ఆనందము కూర్పుము.  ఓ! వానరోత్తమా! భ్రాతృడైన విభీషణుడు నన్ను తిరిగి అప్పగించమని బ్రతిమాలి చెప్పిననూ , అతని మాటను రావణుడు లక్ష్యపెట్టలేదు. విభీషణుని పెద్దకూతురు నలా , తన తల్లి పంపగా ఇక్కడికి వచ్చి నాతో స్వయముగా ఇట్లు చెప్పెను “ .

శ్రీరాముని ఎడబాటుచే  శోకముతో కృశించినదియు , కనులయందు అశ్రువులు నిండినదియగు సీతాదేవి మాటలు విని  హనుమంతుడు ఇట్లనెను . “శ్రీరాముడు నామాటలు వినగానే వానర సమూహముతో గూడిన మహాసైన్యము  వెంటనిడుకొని  వేంటనే  రాగలడు.  లేనిచో  అమ్మా  నేడే  నిన్ను  దుఃఖమునుంచి

దూరముచేయగలను . నీవు నా వీపును అధిరోహింపుము . నిన్ను నా వీపుపై నుంచుకొని ఈ మహా సాగరము దాటగలను . రావణునితో సహ ఈ లంకని పెకలించి తీసుకుపోగల శక్తి నాకు కలదు ".

సీతాదేవి హనుమంతుని అద్భుత వచనములను విని , అనందాశ్చర్యములతో ఇట్లు పలికెను . " ఓ హనుమంతుడా నన్ను అంత దూరము ఎట్లు మోసికొని పోగలవు ? దీని బట్టి నీ కపిలక్షణములు తెలియుచున్నవి" ! సీతాదేవి వచనములను విని హనుమంతుడు తనకు అది అవమానకరమని చింతించెను . "ఈ సీతాదేవి నా బలము గాని సత్వముగాని ఎరగదు . అందుకని నేను నా నిజ రూపమును చూపించెదను". ఈ విధముగా ఆలోచించి హనుమంతుడు సీతాదేవి కి తన స్వరూపమును జూపెను .

పర్వతసమానుడగు హనుమంతుని చూసి సీతాదేవి ఇట్లనెను . ఓ వానరోత్తమా నీ బలపరాక్రమములను , వాయువుతో సమానమైన వేగమును , అగ్నితో సమానమైన తేజస్సునూ తెలిసికొంటిని . కపిశ్రేష్ఠా ! సామాన్య మానవుడెవ్వరునూ ఆ సముద్రమును దాటి ఈ ప్రదేశమునకు రాగలడా ? ఓ కపి శ్రేష్ఠా నేను నీతో ప్రయాణము చెయుట యుక్తము కాదు . నీ వాయువేగ గమనమును నాకు గగుర్పాటు కలగించవచ్చు . భర్తమీద భక్తితో శ్రీ రామునిదప్ప వేరొక పురుషుని శరీరము నాప్రాణమున్నవరకు తాకను. శ్రీ రాముడు దశకంఠుని బంధువులతో సహ పరిమార్చి నన్ను ఇచటి నుంచి తీసుకుపోవుటయే ఆయనకు తగినపని "

అంతట హనుమంతుడు యుక్తి యుక్తములైన సీతాదేవి వచనములను విని హర్షితుడయ్యెను. అనంతరము మాటనేర్పరి అయిన హనుమంతుడు ఆమెతో ఇట్లు పలికెను. "అమ్మా! శ్రీరాముడు గుర్తింపగల ఆనవాలు ఒకటి యిమ్ము". హనుమంతుని వచనములను వినిన పిమ్మట , దేవతలతో సమానమైన సీతాదేవి కన్నీరు పేట్టుచూ మెల్లగా ఇట్లు పలికెను . " నా స్వామికి గుర్తుగా శ్రేష్ఠమైన ఈ కథను తెలుపుము . చిత్ర కూట పర్వతమునకు ఈశాన్య భాగమున ఒక ఉప పర్వతముగలదు . ఆ ప్రదేశమున మందాకినీ నది సమీపమున ఒక సిద్ధాశ్రమము కలదు, అందులో నేను తాపసాశ్రమవాసినిగా వున్నపుడు జరిగిన వృత్తాంతము . ఏమనగా అపుడు ఒక కాకివచ్చి మాంసమునకు ఆశపడి నాస్తనముల మధ్య తన ముక్కుతో పొడిచెను . దానిని నేను మట్టిబెడ్డతో వారించితిని. ఆ కారణముచేత నా కన్నులలో నీరు నిండెను . మెల్లగా ఆ ఆసువులు తుడుచుకొనుచున్న నన్ను శ్రీరాముడు చూచెను . అప్పుడు మహబాహువుడైన శ్రీరాముడు కోపముతో కాకిని గట్టిగా శిక్షించుటకై నిర్ణయము తీసుకొనెను . అప్పుడు ఒక దర్భను తీసుకొని దానిని బ్రహ్మాస్త్రముగా అభిమంత్రించెను . ఆ బ్రహ్మాస్త్రము ప్రళయాగ్నివలె ఆ పక్షి యెదుట మంటలను ఎగజిమ్మెను. నా కొరకై ఒక కాకిపై బ్రహ్మాస్త్రమునే ప్రయోగించిన స్వామి నన్ను అపహరించిన ఈ రావణుని హతమార్చుటకు ఉపేక్షించుటకు కారణమేమి ? "

కన్నీరుగార్చుచూ వైదేహి జాలుగొలుపునట్టి చెప్పినమాటలు విని మహాతేజోవంతుడు , వాయుసుతుడు అయిన హనుమంతుడు ఇట్లు పలికెను " శ్రీరాముడు నీ యెడబాటువలన కలిగిన దుఃఖముతో నిన్నే తలుచుకొనుచూ ఇతర విషయముల మీద విముఖుడై వున్నాడు. దుఃఖములో వున్న శ్రీరాముని చూచి లక్ష్మణస్వామి పడుచున్న పరితాపమునకు మేరలేదు". శోకములో మునిగివున్న సీతాదేవి హనుమంతునితో మరి ఇట్లనెను . " మహావీరుడైన శ్రీరామునకు పదే పదే ఈ విషయము నొక్కి చెప్పుము. ఓ దశరథాత్మజా ! ఒక మాసమువరకు నేను ప్రాణములతో జీవింతును నెలముగిసిన పిమ్మట నేను బ్రతికియుండను. పాతాళము నుంచి ఇంద్రుని ఇశ్వర్యము విష్ణువు కాపాడినట్లు . నన్ను నీవే రక్షింపగలవు ".

అనంతరము సీతాదేవి తన కొంగుముడి విప్పి శుభప్రదమైన చూడామణిని దీసి రామునకు సమర్పింపమని హనుమంతునికి ఇచ్చెను . సీతమాటలువిని వాయుసుతుడైన హనుమంతుడు శిరస్సుతో

అంజలిఘటించి ఇట్లు సమాధానమిచ్చెను . " ఓ ! దేవీ ! రఘునందనుడు అగు రాఘవుడు రావణుని హతమార్చి నిన్ను తీసుకొని తన నగరమునకు చేరగలడు" . మహాత్ముడైన హనుమంతుని మాటవిని దేవతలతో సమానురాలైన సీతాదేవి హితకరమైన వాక్యములతో ఇట్లుపలికెను . " నిన్నుచూసి , సగము పెరిగిన మొక్కలమీద కురుశిన వర్షము ఎటుల పైరుని వికసింపచేయునో అటులనే నాకు సంతోష మగు చున్నది . ఓ! హనుమంతుడా! నీవు రామసన్నిధికి ఏగి , తీవ్రమైనదియు , అంతులేనిదియు అగు నా ఈ వేదనను , రాక్షసమూకలు నన్ను భయపెట్టు తీరును , ఆయనకు వివరింపుము. నీ ప్రయాణము హాయిగా కొనసాగుగాక" .

హనుమంతుడు రాజకుమారిఅయిన సీతాదేవి సందేశముని అందుకొని కృతార్థుడై సంతోష పడెను . పిమ్మట మిగిలిన కార్యమము గురించి ఆలోచించి ఉత్తర దిశగా పోవుటకు సంకల్పించెను . " సీతాదేవిని దర్శించుట అను కార్యము ముగిసినది . ఇంకను చేయవలసిన కార్యము కొంచెము మిగిలియున్నది . ఇపుడు సామ దాన భేద దండో పాయములగు నాలుగు ఉపాయములలో మొదటి మూడింటిని పక్కకిపెట్టి , నాల్గోవది అనగా దండోపాయము ఉపయోగించుట యుక్తము". అపుడు హనుమంతుడు రావణుని మనస్సు అలజడి కలుగునట్లు అశోక వనమును భంగపరిచెను.



# లంకాదహనం

## ( వాల్మీకి సుందరాకాండ 42 నుంచి 55 స్వర్గలు )


పిమ్మట పక్షుల ఆర్తనాదములనూ , వృక్షములు విరిగిపోవునప్పటి పెళపెళారావములను విని లంకానివాసులు భయభ్రాంతులైరి. వికృతాకారముగల రాక్షస స్త్రీలు రావణునికడకి ఏగి విశిష్ట రూపముతో భయంకరముగావున్న వానరుని గురించి తెలుప సాగిరి . " ఓ! మహారాజా ! భయంకరరూపుడైన ఒక వానరుడు అశోకవనమునకు వచ్చి సీతాదేవితో సంభాషించెను . అతడు అమిత పరాక్రమశాలి . నీకు ఇష్టమైన నానామృగములతోనుండెడి అశోకవనమును ఆ అద్భుత రూపముగల వానరుడు ధ్వంసమొనర్చెను . ఆ వానరుని తీవ్రముగా దండించుటకు నీవు ఆనతిఇమ్ము" . వెంటనే మిక్కిలి బలశాలి అయిన రావణుడు తనతో సమానమైన కింకరులకి హనుమంతుని బంధించి తెచ్చుటకై ఆజ్ఞాపించెను .

మహాతేజశాలి పర్వతసదృసుడు అయిన హనుమంతుడు హర్షాతిరేకముతో ఆ కింకరులని చూసి హనుమంతుడు తన తోకతో నేలపై గొట్టి భయంకరముగా సింహనాదమొనర్చి ఇట్లుపలికెను.

**జయత్యతి బలోరామో లక్ష్మణస్య మహాబలః !**
**రాజాజయతి సుగ్రీవో రాఘవేణాధిపాలితః !!**
**దాశోహం కోసలేంద్రస్య రామస్యాక్లిష్ట కర్మణః !**
**హనుమాన్ శతృ సైన్యానాంనిహన్తామారుతాత్మజః !!**
**న రావణ సహస్రం మే యుద్ధే ప్రతిబలం భవేత్ !**
**శిలాభిస్తు ప్రహరతః పాదపైశ్చ సహస్రశః !!**
**అర్ధయిత్వా పురీం లంకాంఅభివాద్య చ మైధిలీమ్ !**
**సమృద్ధార్థో గమిష్యామి మిషతామ్ సర్వరక్షసాం !!**

" మహాబలసంపన్నుడైన శ్రీరామునకు జయము. మిక్కిలి పరాక్రమశాలి అయిన లక్ష్మణునకు జయము . .శ్రీరామునకు విధేయుడైన సుగ్రీవునకు జయము . నేను కోసల ప్రభుపైన మహాశూరుడైన శ్రీరామునకు దాసుడను . హనుమంతుడను . శత్రు సైన్యములను రూపుమాపగలవాడను . వేయిమంది రావణూలైననూ నన్ను యుద్ధరంగమున నన్నెదిరించి నిలువ జాలరు . వేలకొలదీ రాళ్ళతోను వృక్షములతోనూ లంకాపురిని నాశనమొనర్చెదను . రాక్షసులందరూ చూచుచుండగనే వచ్చినపని ముగించుకొని జానకీమాతకి నమస్కరించి వెళ్ళెదను ".

అప్పుడు హనుమంతుడు ఒక గదాయుధమును తీసుకొని రాక్షస వీరులని అవలీలగా హతమార్చెను. గదియెను చేతబట్టిన హనుమంతుడు ఆకాశమున గరుత్మంతునివలె విహరించెను . రాక్షసబలములన్ని హతమైనట్లు తెలియగనే రావణుడు, సాటిలేని పరాక్రమవంతుడు అగు ప్రహశుని కుమారుని హనుమంతునితో తలపడమని **ఆజ్ఞా** పించెను . ప్రహస్తపుత్రుడు రణములో బలిఅయిపోగా రాక్షసరాజైన రావణుడు రోషముతో గుడ్లురుముచూ మిక్కిలి పరాక్రమము గల అమాత్యపుత్రులను హనుమంతునితో తలపడుటకు పంపెను . మహాపరాక్రమశాలిఅయిన హనుమంతుడు మహాయోధులైన రాక్షసులను పరిమార్చి, ఇంకను ఇతర రాక్షసు లతో యుద్ధముచేయగోరి మరల ముఖద్వారము పైకి చేరి ఎదురుచూడసాగెను.



**అవధ్యోయమితి జ్ఞాత్వా తమస్త్రేణాస్త్రతత్వవిత్ !**
**నిజగ్రాహ మహాబాహుః మారుతాత్మమింద్రజిత్ !!**

తా !! ఈ మహావీరుని చంపుట అసాధ్యము అని తలచి అస్త్ర రహస్యములు ఎరిగిన ఇంద్రజిత్తు హనుమంతుని బ్రహ్మాస్త్రముచే బంధించెను

కపీశ్వరుని చేతులో అమాత్యపుత్రులు హతమారిన విషయము విని రావణుడు తనదిగులు కనపడకుండా గంభీరముగా ఆలోచించెను. పిమ్మట విరూపాక్షుడు , యూపాక్షుడు, దుర్ధరుడు, ప్రహసుడు , భాసకర్ణుడు అను ప్రముఖ సేనానాయకులను దశకంఠుడు హనుమంతునితో యుద్ధమొనర్చుటకు ఆజ్ఞాపించెను. ఆ హనుమంతుడు బలశాలురైన సేనాపతులను వారి బలములతోసహా పరిమార్చి వన ముఖద్వారము చేరి ప్రళయకాలమున మృత్యుదేవతవలె అతడు ఎదురుచూచుచుండెను


హనుమంతుని చేతులో అక్షయకుమారుడు నిహతుడు కాగా , రాక్షసరాజు ధైర్యము వహించి , దేవేంద్రునితో సమానమైన పరాక్రమముగల ఇంద్రజిత్తును యుద్ధమునకు ఆదేశించుచూ ఇట్లుపలికెను . " రణ రంగమున విజయకాంక్ష కలిగివుండుట అవసరము కనక వివిధములగు అస్త్ర ప్రయోగములందు నేర్పు కలిగియుండవలెను. జయము కోసము అన్ని అస్త్రములు స్మృతిలో వుండవలెను " . దివ్య ప్రభావముగల ఇంద్రజిత్తు తండ్రి పలికిన వచనములు విని , యుద్ధముచేయుటకు నిశ్చయించుకొని ప్రభుఅయిన రావణునికి ప్రదక్షిణపూర్వకముగా నమస్కరించెను. అప్పుడు హనుమంతుడు ఇంద్రజిత్తులమధ్య ఘోరమైన యుద్ధము జరిగెను . హనుమంతుని ఎట్లు జయింపవలెనో ఇంద్రజిత్తునకు తెలియకుండెను . ఇంద్రజిత్తును పడగొట్టు ఉపాయము హనుమంతునికి తోచకుండెను . దేవగణములతో సమానులైన వారిద్దరూ పోరుసల్పుచూ ఒకరిని మరి ఒకరు జయించుటకు అశక్తులుగా వుండిరి.

ఈ మహావీరుని చంపుట అసాధ్యము అని తలచి అస్త్ర రహస్యములు ఎరిగిన ఇంద్రజిత్తు హనుమంతుని బ్రహ్మాస్త్రముచే బంధించెను . హనుమంతుడు పితామహుని అనుగ్రహమువలన బ్రహ్మాస్త్రము యొక్క ప్రభావము తనపై లేదని గుర్తు తెచ్చుకొనెను . బ్రహ్మాస్త్రమునుండి తప్పించుకొనగల శక్తి వున్నప్పటికిని అతడు బ్రహ్మదేవుని ఆజ్ఞ శిరసావహించెను . బంధింపబడిన హనుమంతుని చూచి రాక్షసులు అశోకవనముని ధ్వంసించినది ఇతడేనని రాక్షసరాజైన రావణునికి నివేదించిరి .

ఘోరపరాక్రమముగల రాక్షసులు తనను పీడించుచున్ననూ హనుమంతుడు పరమాశ్చర్యముతో రాక్షసరాజును చూచెను. " అహో! రావణుని రూపము అద్భుతము. ధైర్యము నిరుపమానము , సత్వము ప్రశంసార్హము, తేజస్సు అసదృశము . ఈ రాక్షసుడు సర్వలక్షణశోభితుడు . ఇట్టి అధర్మము చేపట్టనిచో దేవేంద్రునితోగూడిన సురలోకమునకు సైతము, ఈ రావణుడు ప్రభువైయుండెడివాడు ".

కోపముతో కన్నులు ఎర్రగాచేసిన రావణుడు , మంత్రిఅయిన ప్రహసిని చూచి, సందర్భోచితములగు మాటలతో ఇట్లు పలికెను . " ఈ దుష్టుడు ఎచటినుంచి వచ్చెను , ఇతని రాకకు కారణమేమి , వనము నాశనమొనర్చుటవలనూ రాక్షస స్త్రీలను భయపెట్టుటవలన అతనికి ప్రయోజనమేమి " . రావణుని ఆజ్ఞను అనుసరించి ప్రహస్తుడిట్లనెను . " ఓ వానరా ! నీవూరడిల్లుము . నీవు భయపడవలసిన పనిలేదు . నీకు భద్రము అగుగాక . దేవేంద్రుడు నిన్ను లంకాపురికి పంపియున్నచో తెలుపుము . నిర్భయముగా వుండుము . నిన్ను బంధవిముక్తిని చేసెదము ".

మహాపరాక్రమముగల హనుమంతుడు మిక్కిలి బలవంతుడైన రావణునిచూచి అర్ధవంతములైన మాటలతో ఇట్లుపలికెను ." ఓ ! రాక్షసరాజా ! నేను నిజముగా శ్రీరాముని బంటును, దూతను . హనుమంతుడను. నామాటవినుము . శ్రీరాముడు రుద్రునివలె సమస్త లోకములను సంహరింపగలడు. చరాచరములతో నిండినవాటిని మరల అదేవిధముగా సృష్టింపగలడు . సమరమున శ్రీరాముని చేతిలో చిక్కినవానిని



**సత్యం రాక్షసరాజేంద్ర శృణుష్వ వచనం మమ !**
**రామదాసస్య దూతస్య వానరస్య విషేషతః !!**

తా !! ఒ! రాక్షసరాజా ! నేను నిజముగా శ్రీరాముని బంటును . దూతను . హనుమంతుడను.
నామాటవినుము

స్వయంభువు చతుర్ముఖుడైన బ్రహ్మగాని , త్రినేత్రుడు త్రిపురాంతకుడైన రుద్రుడుగాని , సురపతి అయిన దేవేంద్రుడుగాని రక్షింపజాలరు " .

హనుమంతుడు చెప్పిన మాటలువిని క్రోధితుడైన రావణుడు హనుమంతుని వధించుటకు **ఆజ్ఞా**పించెను . అంత శత్రువులు జయించినవాడు , మాటనేర్పరియు , చేయదగిన చేయకూడని విషయములను గురించి తెలిసినవాడు అగు విభీషనుడు , సగౌరముగా మిక్కిలి హితమైన వాక్యములు ఇట్లు పలికెను . " ఓ! రాక్షసరాజా! క్షమింపుము. కోపమువీడుము . ప్రసన్నుడవు కమ్ము . దయయుంచి నేను చెప్ప బోవు వచనములను వినుము . మంచి చెడులు ఎరిగిన సజ్జనులు దూతలను వధింపరు " . మహాబలుడైన రావణుడు దేశకాలములకు అనుగుణముగా తన తమ్ముడు పలికిన వచనములు విని ఇట్లు చెప్పెను. " వానరులకు వాలముపై మక్కువ ఎక్కువ . అదియే వారి అలంకారము . వెంటనే ఇతని వాలమునకు నిప్పు అంటించుడు . ఇతడు కాలిన వాలముతో తిరిగి వెళ్ళిపోవును " . మండుచున్న తోకతో వున్న హనుమంతుని పురమునంతయూ ఊరేగింపుడని రావణుడు రాక్షసులను **ఆజ్ఞా**పించెను

హనుమంతుని తోక మండుచుండగా , వికృతనేత్రములుగల రాక్షస స్త్రీలు ఆ విషయమును సీతాదేవితో చెప్పిరి . అప్పుడు వైదేహీ శోకముతో అగ్నిదేవుని ప్రార్థించెను.

**యద్యస్తి పతి శుశ్రూషా యద్యస్తి చరితం తపః !**
**యది చాస్త్యేకపత్నీత్వం శీతో భవ హనూమతః !!**
**యది కించిదనుక్రోశః తస్య మయ్యస్తి ధీమతః !**
**యది వా భాగ్యశేషోమే శీతో భవ హనూమతః !!**
**యదిమాం వృత్తసంపన్నాం తత్సమాగమలాలసామ్ !**
**స విజానాతి ధర్మాత్మా శీతో భవ హనూమతః !!**
**యది మాం తారయేదార్యః సుగ్రీవస్సత్యసంగరః !**
**అస్మాద్దుఃఖంబుసంరోధాత్ శీతో భవ హనూమతః !!**

" నేనే పతిసేవాపరాయణనే అయినచో , నేనే తపమాచరించినచో , నేను నిష్కలంకమైన పతివ్రతను అయినచో , ఓ! అగ్నిదేవా హనుమంతుని చల్లగా చూడుము. దేవా ! నేను ఏమాత్రమూ ధీమంతుడైన శ్రీరాముని దయకు నోచినచో నాపుణ్యఫలము ఏ కొంచెమైననూ మిగిలియున్నచో మారుతిని చల్లగా చూడుము . నేను సత్శీలాసంపన్నను అయినచో , నాభర్త నేను భర్త సమాగమునకై వేయ కళ్ళతో ఎదురుచూచునట్లు ఎరింగినచో, ఓ! అగ్నిదేవా హనుమంతుని చల్లగా చూడుము . పూజ్యుడు సత్య సంధుడు ఐన సుగ్రీవుడు నన్ను ఈ దుఃఖసముద్రమునుండి దాటించగలడేని , ఓ! అగ్నిదేవా హనుమంతుని చల్లగా చూడుము ".

ఆ మహాబలుడు హనుమంతుడు లంకను పూర్తిగా దగ్ధమొనర్చిన పిమ్మట తన తోకను సముద్రమున చల్లార్చెను. లంకానగరము అగ్నిజ్వాలలకు భస్మమైపోవుచుండెను. రాక్షసులందరూ భయగ్రస్తులైరి. అట్టి లంకనుచూచి హనుమంతుడు ఆలోచింపసాగెను అయ్యో ఈ లంకను దహించి ఎంత తప్పుపని చేసితిని , అని బాధపడుచూ తనను తాను నిందించికొనెను . " లంకాపురి అంతయూ ధగ్ధమైనది. దగ్ధము కానిచోటులేదు. కనుక సీతాదేవి తప్పక మరణించియేయుండును." . మరల ఆలోచించి ఇట్లనుకొనెను . " తన తపోబలముచేతనూ, సత్యభాషణ ప్రభావమువలననూ , ఏకాగ్రతతో తన్మయత్వముతో తన భర్తయగు

శ్రీరాముని ధ్యానించుటచేతనూ , సీతాదేవి అగ్నినే రూపుమాపగలదు. కనుక అగ్ని ఆమెను దహింపజాలదు ". ఈ విధముగా సీతాదేవి ధర్మసత్వమును గురించి ఆలోచించుచున్న హనుమంతునికి ఆకాశమునుంచి చారణులు చెప్పుమాటలు వినపడెను . " బురుజులచో ప్రాకారములతో ఉన్న లంకానగరము అంతయు ధగ్ధమైనది , కాని సీతాదేవి మాత్రము దగ్ధముకాలేదు. ఇది అత్యద్భుతము, ఆశ్చర్యకరము.".

పిమ్మట హనుమంతుడు అశోకవృక్ష ఛాయలో ఆసీనురాలైన జానకీదేవికి అభివాదముచేసి " అమ్మా ఎట్టి అపాయమునకు లోనుగాక సురక్షితముగా వున్న నిన్ను చూడగలిగితిని "

ఆ మహాకపి సముద్రముయొక్క దక్షిణతీరమునుండి ఉత్తరతీరమునకు వెళ్ళదలిచినవాడై తనశరీరము పెంచెను. వాయుసుతుడైన హనుమంతుడు దక్షిణదిశనుండి ఉత్తరదిశగా ఆకాశమున వాయువేగముతో సాగిపోయెను.



# హనుమంతుని పునరాగమనం – రామునికి నివేదన .

( వాల్మీకి సుందరాకాండ 56 నుంచి 68 స్వర్గలు )

మిక్కిలి శక్తిమంతుడు , శైల సమానుడుఅయిన హనుమంతుడు వృక్షములతో ఆవరింపబడిన మహేంద్రగిరి శిఖరముపై అడుగిడెను . అప్పుడు పరమానందభరితులైన వానరపుంగవులు , మహాత్ముడైన హనుమంతుని చుట్టూచేరిరి. జాంబవంతుడు జరిగిన కార్యక్రమము గురించి ఇట్లు అడిగెను . " సీతాదేవిని ఎట్లు కనుగోంటివి. ఆమె అచట ఎట్లువున్నది? ".

వాయుసుడైన హనుమంతుడు తాను బయలుదేరిన మొదలు, తిరిగి చేరువరకు జరిగిన వృత్తాంతము అంతయూ వివరించి చెప్పెను. " శ్రీరాముని ప్రయత్నము సఫలమైనది . సుగ్రీవును కార్యోత్సాహము ఫలించినది. సీతాదేవియొక్క సౌశీల్యప్రభావములకు నా మనస్సు భక్తి పరవశమైనది . పూజ్యురాలైన సీతాదేవి ఇట్లు శోకములోవున్నదిగావున , ఈ విషయములో మనము చేయవలసిన ప్రతిక్రియగురించి ఆలోచించుడు ".

హనుమంతుని వచనములు విన్నపిమ్మట ఆంగదుడు ఇట్లు పలికెను . “ ఓ! వానరవీరులారా! సీతాదేవి జాడ తెలిసినపిమ్మట ఆమెలేకుండా శ్రీరామచంద్రుని సమీపమునకు పెళ్ళుట యుక్తముకాదు”. అట్లు సంకల్పించిన అంగదుని కార్యసాధనాన్విధానమునెరిగిన భల్లూక ప్రముఖుడు మిక్కిలి సంతసించి ఇట్లు పలికెను. " ఓ ! రాజపుత్రా! నీవుచేసిన సూచన త్రోసి పుచ్చదగునది కాదు. కాని శ్రీరాముని ఆలోచనను అనుసరించి మనము కార్యసిద్ధికి పూనుకొనుట యుక్తము . సీతాదేవి జాడను తెలిసికొనివచ్చుటకై మన ప్రభువు మనలను ఆదేశించెను. ఆమెను తీసుకువచ్చుటకు కాదు. కనుక మనము రామలక్ష్మణులు సుగ్రీవుడు వున్నచోటుకి పెళ్ళిజరిగిన విషయములు వారికి నివేదించెదము " .

పిమ్మట అంగద ప్రముఖులైన వానరవీరులు కపివరుడైన హనుమంతుడు జాంబవంతుని సూచనను ఆమోదించిరి అనంతరము వానరోత్తములందరూ మిక్కిలి సంతోషముతో హనుమంతుని ముందు వుంచుకొని మహేంద్రగిరిని వీడి పైకి ఎగసిరి . అంతట వానరులు ఆకాశమార్గమున పురోగమించుచూ సుసంపన్నమైన వృక్షములతోనూ లతలతోనూ అలరారుచున్నమధువనమును గాంచిరి . ఆ వానరులందరూ యధేచ్ఛగా మధువనమునందలి ఫలములను భక్షించుచూ మధువులను సేవించుచూ పుష్పములతో కలకలలాడుచున్న చెట్లను ధ్వంసముచేయుచుండగా చూచి వనపాలకుడైన దధిముఖుడు మిక్కిలి కోపముతో వారిని వారింపసాగెను . వానరవీరులలో వృద్ధుడు , వనసంరక్షకుడైన దధిముఖుని మాటలు లెక్కచేయక , ఆ వానరులు అతనినే భయపెట్టసాగిరి . ఆప్పుడు అతడు కోపోద్రిక్తుడై వారినుంచి వనమును కాపాడుట కొరకై పునరాలోచన చేయసాగెను .

మరుక్షణములో అనుచరసహితుడైన దధిముఖుడు , ధీశాలిఅయిన సుగ్రీవుడు వున్న వనమునకు పోయెను . దీనవదనముతో వినమ్రుడై చేతులు జోడించి పవిత్రములైన సుగ్రీవుని పాదములపై ప్రణమిల్లెను . వానరప్రభుపైన సుగ్రీవుడు తనకు సాష్టాంగ ప్రణామములను ఆచరించుచున్న దధిముఖుని చూసి ఆందోళనపడినవాడై ఈ విధముగా పలికెను. " లెమ్ము లెమ్ము ఎందువలన నాపాదములపై బడితివి? నీకు అభయము ఇచ్చుచున్నాను . విషయములన్నియు విపులముగా చెప్పుము" . అపుడు దధిముఖుడు ఇట్లు చెప్పెను . " ఓ! రాజా! వానరరాజులు , వాలి మహారాజు , ఇంకా నీవు కూడా వానరులకు ఏ వనములో

యధేచ్ఛగా ప్రవర్తించుటకు అనుమతి ఇయ్యలేదో , అట్టి మధువనమును వానరులు భక్షించి భగ్నమొనర్చితిరి ".

ఆ మాటవిని సుగ్రీవుడు ఆ వానరోత్తములు సీతాదేవికొరకై దక్షిణదిశను గాలించి వచ్చియుందురు . కృతార్ధులై వచ్చియున్నందునే ఇతరులు కన్నెత్తిచూడజాలని ఈ మధు వనమును భగ్నమొనర్చియుందురు అని తలంచి ఆ వనపాలకునితో ఇట్లనెను . " కృతార్ధులైన వానరులు వనమునందలి ఫలములు , మధువులు సేవించుట నాకు సం తో షకరమే. కార్యము సాధించుకొని వచ్చినందుకు వానరుల చర్య సహింపదగినదే . వెంటనే మధువనమునకు వెళ్ళుము . దానిని నీవే రక్షింపుము. హనుమదాది వానరప్రముఖులను శీఘ్రముగా ఇచటికి పంపుము ". ఆ దధిముఖుడు సుగ్రీవాదులకడకు , వచ్చినట్లుగానే తిరిగి వేగముగా పయనించి ఆకాశమునించి భూతలములోదిగి మధువనమును ప్రవేసించెను . దధిముఖుడు వానరసమీపమునకు చేరి సంతోషముతో చేతులుజోడించి అంగదునితో మృధుమధురవచనములతో ఇట్లుపలికెను . " మధువనము ధ్వంసమైన వార్తనువిని వానర ప్రభువు , మీ పినతండ్రిఅయిన సుగ్రీవుడు కోపగించలేదు , మీదు మిక్కిలి సంతోషపడెను. ఆ ప్రభువు వారినందరిని వెంటనే ఇచటికి పంపుము అని నన్ను ఆదేశించెను ". మహావీరులైన అంగదాది ప్రముఖులు మిక్కిలి సంతోషముతో కపిరాజైన సుగ్రీవుడు , పురుషోత్తముడైన శ్రీరాముడు వున్న ప్రదేశమునకు వెళ్ళిరి.

మహాభావుడైన హనుమంతుడు సాష్టాంగ నమస్కారమునొనర్చి , మహాసాధ్విఅయిన సీతాదేవి క్షేమముగా వున్నదని శ్రీరామునకు నివేదించెను తదుపరి వాక్చతురుడైన మారుతి తాను సీతాదేవిని దర్శించిని రీతిని తెలుపసాగెను. " రావణాంతఃపురమునందు రాక్షసస్త్రీలమధ్య నిర్బంధములో నున్నది . ఒకే జడతో ఆమె దీనురాలై నిరంతరము నిన్నే చింతించుచున్నది.".

వాయుసూనుడైన హనుమంతుడు ఈ విధముగా తన మాటలద్వారా శ్రీరామలక్ష్మణులు ఊరటచెందినట్లు గ్రహించి సీతాదేవి ఆనవాలుగా తనకిచ్చిన చూడామణిని శ్రీరామునకు సమర్పించెను . సీతాదేవి సందేశమును క్రమము తప్పకుండా సంపూర్ణముగా తెలియజేసెను. హనుమంతుడు ఈ విధముగా తెలిపిన పిమ్మట ధశరధాత్మజుడైన శ్రీరాముడు ఆ మణిని హృదయమునకు హత్తుకొని లక్ష్మణునితో కూడి మిక్కిలి విలపించెను . " ఓ ! హనుమంతుడా నా సీత ఇంకనూ ఎమి అనినదో దాచక ఇప్పుడు చెప్పుము . ఔషధ సేవనముచే రోగి ప్రాణములు నిలుపుకున్నటుల ఆమె మాటలతో నేను నా ప్రాణములు నిలుపుకొందును ".

మహాత్ముడైన శ్రీరాముడు ఇట్లనగా హనుమంతుడు సీతాదేవినుడివిన వచనములన్నింటినీ ఆయనకునివేదించెను. " ఓ! పురుషోత్తమా జానకీదేవి ఇదివరలో చిత్రకూటమున జరిగిన వృత్తాంతము మీకు గుర్తుచేయుటకై యధాతధముగా తెలిపినది . ఆమె మరల ఇట్లన్నది . మహాపరాక్రమశాలిఅయిన శ్రీరాముడు , నా విషయమున కొంచెమైననూ కనికరమున్నచో , వెంటనే వాడిఅయిన బాణములతో రావణుని హతమార్చవలెను . వైదేహి కన్నీరుగార్చుచూ పలికిన జాలిగొలుపు మాటలను విని నేను పూజ్యురాలైన ఆమెతో మళ్ళీ ఇట్లుపలికితిని . తల్లీ ! సమరములో రౌద్రుడైన రావణుని బంధువులతో సహ హతమొనర్చి శ్రీరాముడు నిన్ను అయొధ్యానగరము తీసుకువెళ్ళుట తధ్యము . శతృమర్దనుడైన శ్రీరాముడు వనవాసము ముగుసిన పిమ్మట నీతో గూడి అయోధ్యానగరమునందు పట్టభిషిక్తుడగుట నీవు త్వరలోనే చూడగలవు. స్వామీ ! నీ ఎడబాటుచేత కలిగిన శోకముతోనూ , రాక్షసులు పీడించుటచే మిక్కిలి పరితాపముకు లోనైన

సీతామాతకి నేను ధైర్యము గూర్చితిని . ఆమెకు తృప్తికరమైన శుభసూచకములైన వచనములతో ఓదార్చి ప్రసన్నురాలిని గావించితిని . అప్పుడు ఆమె నా సమక్షములోనే ఆమె మనశ్శాంతిని పొందినది" !!

**ఇంతటితో వాల్మీకి రాసిన రామాయణములొని**
**సుందరాకాండ కధ సమాప్తము**
**ఓమ్ తత్ సత్**



# ఓమ్

# సుందరాకాండ కథ

( వాల్మీకి రామాయణము అనుసరించి)

## రామాయణ పారాయణ సమాపన శ్లోకములు

స్వస్తి ప్రజాభ్యాం పరిపాలయంతాం
న్యాయేణమార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకాసమస్తాః సుఖినో భవంతు
కాలే వర్షతు పర్జన్యః పృధివీ సస్యశాలినీ
దేశోయం శోభరహితః బ్రాహ్మణాః సంతు నిర్భయాః

మంగళం కోసలేంద్రాయ మహనీయ గుణాబ్దయే
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్


కాయేనవాచా మనసేంద్రియైర్వా బుధ్యాత్మనా వా ప్రకృతేః స్వభావాత్
కరోమి యద్యత్ సకలం పరస్మై నారాయణాయేతి  సమర్పయామి

యదక్షర పదభ్రష్టం మాత్రాహీనంచ యద్భవేత్
తత్సర్వం క్షమ్యతాం దేవ శ్రీరామో నమోస్తుతే

పారాయణ సమాప్తం

**ఓమ్**

**శాంతిః శాంతిః శాంతిః !!!**



రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే
రఘునాధాయ నాధాయ సీతాయాఃపతయేనమః

*******